అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక


అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 214 | 13-09-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00





## ఉపరాష్ట్రపతిగా
# రాధాకృష్ణన్ ప్రమాణం



- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

వార్త 2లో

భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

## ఈ యేడాది చివర్లో
# భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్**

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి



రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు- చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు- చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ- అయ్యారు.

## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

వివరాలు 2లో..



- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి





# పూర్తి కావొస్తున్న బతుకమ్మ కుంట పనులు

- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్
- యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

పేజీ 2లో

## డీజిల్‌లో ఐసోబుటనాల్
# మిశ్రమం



**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం**
**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**

2లో..

## రాహుల్ గాంధీ.. ఈ చోరీ సంగతేంటి మరి?: కేటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: 'ఓటు చోరీ' గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణల కంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫొటోలు పెట్టి మరీ.. కేటీఆర్ ఇవాళ(శుక్రవారం) సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ఎక్స్ లో హాట్ కామెంట్స్ చేశారు. తమ బీఆర్‌ఎస్ పార్టీలో గెలిచి పార్టీ మార్చిన ప్రతి ఎమ్మెల్యే.. రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలను స్వయంగా కలిశారని కేటీఆర్ ఫొటోలతో సహా పోస్ట్ చేశారు. వారితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి 'ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా?' అని కేటీఆర్ సెటైర్లు వేశారు. 'బీఆర్‌ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదంటున్నారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు. మీరు దీన్ని ఒప్పుకుంటారా' అని కేటీఆర్ ప్రశ్నించారు.



2లో..



# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

# పూర్తి కావొస్తున్న బతుకమ్మ కుంట పనులు

### ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్

### యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్‌ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయి ంచట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

### రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, –ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు– ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ–జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

### ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం

### కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ**

దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ– ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు– కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు– చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు– కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు– భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఊ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు–ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు– గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

# ఏపీలో ఎన్‌ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

### తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ,

తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు–డు పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్‌ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్‌ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు– చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు–పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

### హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**





భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు





కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16



ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు


### గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు

### తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు

### పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు– చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు– చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు– పుష్కరాల ఏర్పాట్లు–, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు–, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు– మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు– రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు– చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు– అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు–ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు– అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు– వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు– భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷–లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు– గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు– గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు– అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.



# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు

## యూరియా కష్టాలతో రైతుల కుదేలు

నిజామాబాద్,

జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి



సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరఫున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# విశాఖవాసుల కొంగుబంగారం

## కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాఖపట్టణం

శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మవారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు




అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు. ఆ రోజున తెల్లవారినది మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

## దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి

హైదరాబాద్,

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ధ రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం,



ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్దాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ద ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు. ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# జిల్లాల్లో కదులుతున్న బిఆర్ఎస్ పునాదులు

## ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

హైదరాబాద్,

పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు



లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

## భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

మెదక్,

మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు-ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్ల ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి.

ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో ఆత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో



పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

## అటవీ అమరులకు నివాళి అర్పించిన అధికారులు

నంద్యాల,

భారతదేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. దేశంలోని అడవులు, వన్నె ప్రాణులను రక్షించడానికి తమ ప్రాణాలను త్యాగం చేశారు. పట్టణానికి సమీపాన పాత నగరవణంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా డిఎఫ్ ఓ నాగమనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా అటవీ అమరవీరులకు నివాళులర్పించారు. డోన్ ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ డోన్ డిఆర్‌ఓ రవీంద్రనాయక్, బనగానపల్లె డిఆర్‌ఓ పాణ్యం డిఆర్‌ఓ డోన్ ఫారెస్ట్ సిబ్బంది, నంద్యాల జిల్లాలోని అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

## సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

### ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన: టిజి భరత్

అమరావతి

ఓ వైపు సంక్షేమంతో పాటు-.. మరోవైపు అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే పలు సంస్థలు ఏపీకి వస్తుండగా.. మరికొన్ని కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయి. అయితే, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని మంత్రి టిజి భరత్ అన్నారు.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని అన్నారు. గురువారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు ఇష్టానుసారం పంచుతున్నారు అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందుకే వైసిపి నేతలు కుట్రతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిటైల్డ్.. ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉంటేనే.. ల్యాండ్ అలాట్ అవుతుందని స్పష్టం చేశారు. నిబంధనల తర్వాత సేల్ డీడ్ ఇస్తారు. ఇష్టారాజ్యంగా భూ కేటాయింపు జరగదని తెలిపారు. ఊరికే భూ కేటాయింపులు జరగవు. ఈ వ్యవహారంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అని టీ-జీ భరత్ సూచించారు.

## నంద్యాల జిల్లాలో భారీ వర్షం

### చిప్పగిరిలో నీట మునిగిన పంటలు

నంద్యాల

నంద్యాల జిల్లాతో పాటు పట్టణంలో గత రాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి వరకు వర్షం దంచి కొట్టింది. చిప్పగిరిలో గురువారం భారీ వర్షం దంచి కొట్టింది. మండలంలో 68.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు కూడా తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రాత్రి రెండు గంటల సమయంలో మండలంలోని పలు గ్రామాలలో భారీగా వర్షాలు కురిశాయి. మండలంలోని బెల్డోన గ్రామం పెట్రోల్ బంకు దగ్గర ఉన్న వాగు ఎన్నడూ లేనంతగా ఉధృతంగా పొంగి పొర్లింది. దీంతో శుక్రవారం ఉదయం వరకు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే సంగాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం బయట ప్రాంతమంతా వరద నీరు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. పొలాలలో సాగు పైరంతా కూడా వరద నీరుకు కొట్టుకుపోయినట్లు- పలు రైతులు తెలిపారు. కంది, పత్తి తదితర పంటలు వేసుకున్న రైతులందరూ వర్షం వల్ల పంటలు కుళ్ళిపోతాయని ఆవేదనకు గురవుతున్నారు. అలాగే అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రమునకు చుట్టూ ఎత్తుగా గ్రావెల్ వేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని సంగాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చైనా సరిహద్దుల్లో చిక్కుకున్న తెలుగువారు

### మానస్ సరోవర్ యాత్రకు వెళ్లి ఇక్కట్లు

విశాఖపట్నం

మానస సరోవరం యాత్రకు వెళ్లి 21 మంది తెలుగు ప్రజలు చైనా సరిహద్దులో చిక్కుకున్నారు. మానస సరోవరం యాత్ర ముగించుకున్న తర్వాత నేపాల్ మీదుగా భారత్‌లోకి రావాల్సి ఉంది. అయితే, నేపాల్ అల్లర్ల దృష్ట్యా టూర్ ఆపరేట్ యాత్రీకులను చైనా సరిహద్దులోనే నిలిపివేశారు. దీంతో సొంతూళ్లకు చేర్చాలని వేడుకుంటూ వీడియో సందేశం పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. చైనా సరిహద్దులో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాత్రకు ఏపీ నుంచి 21 మంది వెళ్లగా వారిలో 8 మంది విశాఖ వాసులు కాగా, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన 13 మంది ఉన్నట్టు- సమాచారం.

## హైదర్‌గూడ్ ఇఫ్ గార్డెన్ స్వాధీనం

హైదరాబాద్,

హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు- గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీ-వల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ- నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

### కేసులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్ చేసని సుప్రీం

న్యూఢిల్లీ,

పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## ఆస్తికోసం కన్నతల్లిని కడతేర్చిన కూతురు

జనగామ,

ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి లోకేశ్ చొరవ

### నేపాల్ నుంచి ప్రత్యేక విమానం

అమరావతి,

మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయల్దేరారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది పయనమయ్యారు. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖపట్నం విమానాశ్రయానికి, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనుంది. విశాఖకు 104 మంది, తిరుపతికి 40 మంది రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలికేందుకు కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు.

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

### దాడులను సమర్థించుకున్న నెతన్యాహు

టెల్ అవీవ్,

హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా ఖండించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

నెల్లూరు,

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మధ్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




## భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా?

ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు.గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు



చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం “మ్యాచ్‌ను ఆపకూడదు” అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ





డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు,




ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.



## యూఏఈపై భారత్ భారీ విజయం

ఆసియా కప్ ను తనదైన స్టైల్లో ఇండియా ప్రారంభించింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్.. బుధవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో పసికూన, ఆతిథ్య యూఏఈపై 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి బెంబేలెత్తిపోయింది. కేవలం 13.1 ఓవర్లలోనే 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలీషన్ షరాఫు (17 బంతుల్లో 22, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కరర్ గా నిలిచాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ((4/7) బంతితో మాయ చేసి అద్భుతం చేశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 4.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి కంప్లీట్ చేసిన భారత్, 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ వికెట్ ను జునైద్ సిద్ధిఖీ తీశాడు. ఈ ఫలితంలో టోర్నీలో ఇండియా బోణీ కొట్టడంతోపాటు గ్రూప్-ఏలో తొలి విజయాన్ని సాధించింది. తర్వాత మ్యాచ్ లో భాగంగా ఈనెల చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆదివారం (14న) తలపడనుంది. చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్ కు ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభమాన్ గిల్ (20 నాటౌట్) తుఫాన్ అరంభం అందించారు.




ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటాడు. ఈ మ్యాచ్ ద్వారా పొట్టి ఫార్మాట్ లో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన గిల్ కూడా చెలరేగాడు. వీరిద్దరూ విధ్వంస సృష్టించడంతో యూఏఈ బౌలర్లకు ఏం చేయాలో అర్థం కాలేదు. తొలి ఓవర్లోనే మరో బౌండరీని అభిషేక్ బాదడంలో పది పరుగులు వచ్చాయి. తర్వాత ఓవర్లో గిల్ కూడా ఒక ఫోర్, సిక్సర్ కొట్టి జోరును ప్రదర్శించాడు. అలా వీరిద్దరూ పరుగులు వేట సాగించడంతో పరుగులు చకాచకా వచ్చాయి. మూడో ఓవర్లలో అభిషేక్ మరోసారి ఒక ఫోర్, సిక్సర్ కొట్టడంలో టార్గెట్ కరుగుతూ



వచ్చింది. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటవడంతో తొలి వికెట్ కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది... ఆ తర్వాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (7 నాటౌట్) తో కలిసి గిల్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. నిజానికి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈకి శుభారంభమే దక్కింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ ముహమ్మద్ వసీమ్ (19) తో




కలిసి ఆలీషన్ తొలి వికెట్ కు 26 పరుగులు జోడించి, మంచి స్టార్ట్ ను అందించాడు. అయితే అలీ షన్ ఔటయ్యాక యూఏఈ కుదుపునకు లోనైంది. ఓ ఎండ్ లో వసీమ్ నిలబడినా, వచ్చిన ప్లేయర్ల వచ్చినట్లు వెనుదిరిగారు. ముఖ్యంగా ఒకానొక దశలో 46/2 తో మంచి స్థితిలో నిలిచిన యూఏఈ ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలింది. కేవలం 11 పరుగుల తేడాతో మిగతా 8 వికెట్లను చేజార్చుకుంది. ముఖ్యంగా కుల్దీప్ స్పిన్ మంత్రానికి ఆతిథ్య జట్టు వద్ద సమాధానం లేకుండాపోయింది. మరో ఎండ్ లో శివమ్ దూబే కూడా మూడు వికెట్లతో రాణించాడు. స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ ఫార్మాట్ లో భారత్ పై ఒక ప్రత్యర్థి నమోదు చేసిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం.



## సూర్యకుమార్ యాదవ్ పై నెటిజన్లు ప్రశంసలు

ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలు, ఆటతీరుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ సూరీడు%ొ% మాట నిలబెట్టుకున్నావ్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కొడియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత ఏడాది టీమిండియా తరఫున అద్భుత ప్రదర్శన చేసినా, శుభ్‌మన్ గిల్ తిరిగి వైస్ కెప్టెన్‌గా జట్టులో చేరడంతో సంజూ స్థానంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ, పది ఇన్నింగ్స్‌లలో మూడు శతకాలతో తన సత్తా చాటాడు. కానీ గిల్ రాకతో సంజూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుందా లేదా అన్న ప్రశ్న అభిమానులను




కలవరపెట్టింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే లాంటి సీనియర్ ఆటగాళ్లు ఉండగా, ఫినిషర్‌గా జితేష్ శర్మకు మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావించారు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించడం అతనికి అదనపు బలం ఇచ్చింది. దీంతో సంజూ మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి.అయితే మీడియా అడిగిన ప్రశ్నకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. సంజూ శాంసన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతనికి తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. అలాగే తుది జట్టు ఎంపికలో న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని హింట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే, యూఏఈతో తొలి మ్యాచ్‌లో సంజూని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ద్వారా సూర్య తన మాట నిలబెట్టుకున్నాడు.దీంతో నెటిజన్లు సూర్యను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కెప్టెన్ కూల్, సంజూపై నమ్మకం చూపిన నిజమైన నాయకుడు అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొందరు అభిమానులు, శుభ్‌మన్ గిల్ కోసం సంజూకు అన్యాయం చేయకూడదని సూచిస్తున్నారు. సంజూను ఓపెనర్‌గా కొనసాగిస్తేనే అతని ఆటతీరు మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

## యూఏఈ తో మ్యాచ్?లో భారత్ రికార్డులు

025 ఆసియా కప్?లో భారత్ శుభారంభం చేసింది. బుధవారం యూఏఈతో జరిగిన మ్యాచ్?లో టీమ్ఇండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 4.3 ఓవర్లలోనే ఛేదించి, గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్?మన్ గిల్ (20 పరుగులు, 9 బంతుల్లో) తొలి నుంచే దూకుడుగా ఆడి భారత్?కు భారీ విజయం కట్టబెట్టారు. ఈ క్రమంలోనే మ్యాచ్?లో పలు రికార్డులు నమోదు అయ్యాయి. మరి ఆ రికార్డులేంటంటే?స్వల్ప ఛేదనలో అభిషేక్ ఇన్నింగ్స్?ను ఘనంగా ఆరంభించాడు. హైదర్ అలీ వేసిన తొలి ఓవర్ మొదటి బంతినే అభిషేక్ సిక్స్?గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా అభిషేక్ సిక్స్? బాది ఛేదనను ఆరంభించాడు. ఇలా భారత్ తరపున అంతర్జాతీయ టీ20ల్లో ఛేదనలో తొలి బంతినే స్టాండ్స్?కు తరలించిన మొదటి బ్యాటర్?గా అభిషేక్ నిలిటాడు. ఇక ఒవరాల్?గా టీ20ల్లో తొలి బంతిని సిక్స్? బాదిన నాలుగో భారత బ్యాటర్?గా నిలిచాడు. అభిషేక్ కంటే ముందు భారత్ నుంచి రోహిత్ శర్మ (2021లో ఇంగ్లాండ్?పై), యశస్వి జైశ్వాల్ (2024లో జింబాబ్వేపై), సంజు శాంసన్ (2025లో ఇంగ్లాంజ్?పై ) ఈ ఘనత సాధించారు.తాజా మ్యాచ్?తో టీమ్ఇండియా అరుదైన ఘనత సాధించింది. ఆసియా కప్ చరిత్రలోనే వరుసగా రెండు మ్యాచ్?ల్లో వేర్వేరు ప్రత్యర్థులను 60 పరుగులలోపే ఆలౌట్ చేసిన జట్టుగా నిలిచింది. తాజా మ్యాచ్?లో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక 2023సీజన్ ఆఖరి (ఫైనల్) మ్యాచ్?లో శ్రీలంకను ఢీ కొట్టిన భారత్ 15.2 ఓవర్లలో 50 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇలా ఆసియా కప్?లో వరుసగా రెండు మ్యాచ్?ల్లో ప్రత్యర్థులను 60 పరుగులలోపే ఆలౌట్ చేసిన ఏకైక జట్టుగా టీమ్ఇండియా నిలిచింది. 58 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా కేవలం 4.3 ఓవర్లలోనే ఛేదించింది. అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్?మన్ గిల్ (20 పరుగులు, 9 బంతుల్లో), సూర్యకుమార్ యాదవ్ (7 పరుగులు, 2 బంతుల్లో) రఫ్ఫాడించారు. దీంతో టీ20 హిస్టరీలో అత్యధిక వేగంగా టార్గెట్?ను ఛేదించిన జట్టుగా నిలిచింది. ఇదివరకు కూడా ఈ రికార్డు భారత్ పేరిటే ఉంది. 2017లో ఆసీస్?పై 49 పరుగుల టార్గెట్?ను 5.3 ఓవర్లలో అందుకుంది.కాగా, భారత్ 58 రన్స్? ఛేదనను 4.3 ఓవర్లలోనే అంటే 27 బంతుల్లోనే ముగించింది. దీంతో 93 బంతులు మిగిలుండగానే విజయం అందుకుంది. బంతుల పరంగా భారత్?కు ఇదే అతిపెద్ద విజయం. ఇందకుముందు 2021 వరల్డ్?కప్?లో స్కాట్లాండ్?పై 81 బంతులు ఉండగా విజయం అందుకుంది. ఇక ఓవరాల్?గా ఇది రెండో అతిపెద్ద విజయం. ఈ లిస్ట్?లో ఇంగ్లాండ్ 2024లో 101 బంతులు మిగిలి ఉండగా ? ఒమన్?పై విజయం సాధిచింది.



# మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

## జగన్ హయాంలో వైద్య విద్య మరీ అధ్వానం పిపిపి పద్దతిలోనే కళాశాలల నిర్వహణ తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు జగన్ హయాంలో నిర్లక్ష్యంపై మండిపడ్డ







## అనిత టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్

**అమరావతి,**

జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్దతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్‌డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు. జగన్ చేసిన పాపం వల్ల.. వైద్య విద్య అడ్మిషన్లు తీసుకురాలేక పోయాం. పీపీపీ విధానంలో టెండర్లు వేసేందుకు ముందుకొస్తే జగన్ బెదిరిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మళ్లీ అధికారం లోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. ఆహా అంటున్న వైద్య కళాశాలలు ఎక్కడున్నాయో చెబితే.. జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన ఆహా అంటారో.. ఓహో అంటారో చూద్దామని అనిత అన్నారు. వైకాపా హయాంలో ఐదేళ్లలో వైద్యకళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ నిద్రపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. వైకాపా నేతలు ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్యకళాశాలకు భవనాలు నిర్మించక పోవడంతో వేలాది మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందలేదని ఆక్షేపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణ టెండర్లు రద్దు చేస్తానని జగన్ ప్రకటించడం దారుణమని.. అలా రద్దు చేయడం ఎవరి తరమూ కాదన్నారు.

## ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

### మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ

### ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ

**అమరావతి,**

ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంతమైంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకొనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు- కొన్ని చోట్ల హద్దులు మార్చే అవకాశం ఉందని సమాచారం. వైస్సార్సీపీ హాయాంలో పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉందని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది.అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

## మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**హైదరాబాద్,**

: మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

## మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**ములుగు,**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

## ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

**నిజామాబాద్,**

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం దిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు- గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

## ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

**జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు**

**అమరావతి,**

ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 -స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ-, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు (ఌూఒఌ క్షౌ-ıస శ). హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు- చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ -టె-క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ -టె-ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి-టె-డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

## అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు మరోమారు స్పష్టం చేసిన అచ్చన్నాయుడు

**విజయవాడ,**

రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# అనుపమ పరమేశ్వరన్ ‘పరదా’ సడెన్‌గా ఓటీటీలోకి..

యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సోషల్ డ్రామా ‘పరదా’ ఇప్పుడు ఓటీటీలోకి సైలెంట్‌గా అడుగుపెట్టింది. థియేటర్లలో విడుదలైన నెలరోజుల వ్యవధిలోనే, ఎలాంటి ముందస్తు ప్రకటనా లేకుండా ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా సెప్టెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఆగస్ట్ 22న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, విడుదల సమయంలో భారీ అంచనాలు ఉన్నప్పటికీ, ఆశించిన స్థాయిలో హిట్ సాధించలేకపోయింది. ఫలితంగా నిర్మాతలు ఓటీటీలో త్వరగా విడుదల చేసినట్టు అర్థమవుతుంది. ఈ సిని మాకు ‘సినిమా బండి’, ‘శుభం’ ఫేం డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. అనుపమతో పాటు దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్, సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్, హర్షవర్ధన్ కీలక పాత్రల్లో నటించారు.ఆనంద మీడియా బ్యానర్ పై పీవీ శ్రీనివాసులు, శ్రీధర్ మక్కువ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఓ కల్పిత గ్రామమైన పడతిలో నెలకొన్న ఓ పురాతన ఆచారాన్ని కథా నేపథ్యంగా తీసుకుని రూపొందిన ‘పరదా’%ా% ట్రెడిషన్ వర్సెస్ మోడర్నిటీ అనే థీమ్ చుట్టూ నడుస్తుంది. ఆ గ్రామంలో ఆడవాళ్లు “పరదా” కప్పుకోవడం తప్పనిసరి. ఎవరైనా పరదా తీస్తే, గ్రామ దేవత జ్వాలమ్మ ముందే ఆత్మార్పణ చేయాల్సిందన్న కఠిన ఆచారం ఉంది.

# సామాన్యుల కోసం ‘ది లక్’

సామాన్యులను దృష్టిలో పెట్టుకొని ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ సంస్థ ‘ది లక్’ పేరుతో ఓ రియాలిటీషోను ప్రారంభించనుంది. దేశంలోనే తొలిసారిగా కేవలం సామాన్యులు మాత్రమే తమ షోలో భాగస్వాములు అయ్యేలా తీర్చిదిద్దామని నిర్వాహక బృందం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ‘ది లక్’ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షో క్రియేటివ్ డైరెక్టర్స్ శ్రేయాస్ సీఎం, సూర్య తోరమ్స్, అపురూప షో తాలూకు వివరాలను తెలియజేశారు.






# అభిమానికి ఓ సలహా!

ఓ వైపు సినిమాలతో, మరోవైపు సోషల్ మీడియాతో బిజీగా గడిపేస్తుంటుంది అందాలభామ శ్రీలీల. ప్రస్తుతం పవన్‌కల్యాణ్ ‘ఉస్తాద్ భగత్‌సింగ్’లో నటిస్తున్న ఈ తెలుగమ్మాయి రీసెంట్‌గా తన ఇన్‌స్టాలో అభిమానులతో చాట్ సెషన్‌ని నిర్వహించింది. అందులో ఓ అభిమాని పెట్టిన మెసేజ్ హైలైట్‌గా నిలిచింది. ‘ప్రస్తుతం నేను నిరుత్సాహంగా ఉన్నాను. మనసేం బాలేదు’ అని ఆ అభిమాని పెట్టిన మెసేజ్‌పై శ్రీలీల స్పందించింది.‘ఈ విషయంలో నీకు హెల్ప్ చేయగలనో లేదో తెలీదు కానీ%ా% ఓ సలహా మాత్రం ఇస్తా. నేరుగా వెళ్లి మీ కుటుంబంలో మీకు బాగా ఇష్టమైన వ్యక్తిని గట్టిగా హగ్ చేసుకో. నా మనసు బాగుండకపోతే నేను అదే చేస్తా.’ అంటూ సలహా ఇచ్చేశారు శ్రీలీల. అభిమాని బాధపై ఆమె స్పందించిన తీరుని చూసిన వారంతా శ్రీలీలను అభినందనలతో ముంచెత్తుతున్నారు.



# క్రిష్ దర్శకత్వంలోనే ‘ఆదిత్య 999’



సక్సెస్ వెంట పరిగెత్తడం బాలకృష్ణకు మొదట్నుంచీ లేదు. ట్రాక్ రికార్డ్ చూసి అవకాశం ఇవ్వడం ఆయనకు చేతకాదు. ఒక్కసారి మాట ఇస్తే, ఇక చేసేసినట్టే. దర్శకుడెవరైనా సరే.. సరెండర్ అయిపోవడమే ఆయనకు తెలుసు. బాలయ్య కెరీర్‌ని ఆసాంతం పరిశీలిస్తే అది నిజమని ఎవరైనా ఒప్పుకుంటారు. బాలకృష్ణ నటించిన ‘అఖండ 2 - తాండవం’ డిసెంబర్‌లో విడుదల కానున్నది. నెక్ట్స్ మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలయ్య సినిమా చేస్తారు. దసరాకు ఆ సినిమా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆ సినిమాతోపాటు సమాంతరంగా ‘ఆదిత్య 999’ను కూడా బాలకృష్ణ పూర్తి చేస్తారని, దాన్ని క్రిష్ డైరెక్ట్ చేస్తారని గతంలో వార్తలొచ్చాయి. మరి ‘ఘాటి’ ఫలితం తర్వాత కూడా క్రిష్‌కు బాలయ్య అవకాశం ఇస్తారా? అనేది ఫిల్మ్ వర్గాల్లో నెలకొని ఉన్న ప్రశ్న. అయితే.. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకోవడం బాలయ్యకు తెలీదు.



# తుది దశలో ది రాజాసాబ్

అగ్ర హీరో ప్రభాస్ నటిస్తున్న ‘ది రాజాసాబ్’ చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. హారర్ కామెడీ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాకు సంబంధించి టాకీ పార్ట్ మొత్తం పూర్తయింది. మూడు పాటలు మాత్రమే బ్యాలెన్స్‌గా ఉన్నాయని తెలిసింది. ఈ నెల మూడోవారంలో హైదరాబాద్‌లో వేసే భారీ సెట్‌లో ప్రభాస్‌పై ఓ పాటను తెరకెక్కించబోతున్నారని సమాచారం.ఇది పూర్తయ్యాక రెండు పాటల్ని గ్రీస్‌లో తెరకెక్కిస్తారట. అక్టోబర్ ప్రథమార్థం కల్లా షూటింగ్ మొత్తం కంప్లీట్ అవుతుందని చెబుతున్నారు. ఓవైపు పోస్ట్ ప్రొడక్షన్ నిర్వహిస్తూనే ప్రచార కార్యక్రమాల్ని కూడా ముమ్మరం చేయాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలిసింది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. తమన్ సంగీతాన్నందిస్తున్నారు.

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే...



**నర్సాపూర్, సెప్టెంబర్ 12(అక్షర కలం):-**

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసానిస్తుందని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. మెదక్ కి చెందిన వడ్డేపల్లి శంకరయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు ,ఆయనకు ప్రభుత్వం నుండి మంజూరైన 2,15,000/బిరెండులక్షల పది హేనువేల రూపాయల ఎల్వోసీ పత్రాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మాదాపూర్ లోని ఆమె నివాసంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు ఉసిరికపల్లి ఆంజనేయులు,వీరేశం, శ్రీశైలం యాదవ్,పనగారి వెంకటేష్,కుంట లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరించి, వ్యాపారికరించి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు మానుకోవాలి.

**నల్లగొండ, సెప్టెంబర్ 12 (అక్షర కలం )**

అందరికీ సమానమైన నాణ్యతతో కూడిన ఉచిత విద్యను అందించాలని ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ డిమాండ్ చేసింది... పి.ఎస్.యూ ప్రచురించిన పోస్టర్లను నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణంలో ఆవిష్కరించారు....ఈ సందర్భంగా పి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటిన నుండి విద్యా కమిషన్, సమీక్షల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. రేవంత్ సర్కార్ ప్రభుతో ఏర్పాటుకు ముందు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి తక్షణమే




మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యా రంగానికి అధిక శాతం నిధులు కేటాయించి విశ్వవిద్యాలయాలలో, కళాశాలల్లో, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి విద్య బోధనలో నాణ్యతను పెంపొందించాలి.గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్, మెస్ బకాయిలను విడుదల చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నడపాలి, అందరికీ సమానమైన,నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఎస్.యూ జిల్లా కన్వీనర్ మచ్చ వంశి, కోకన్వ నల్లగంతుల అజయ్, జిల్లా కమిటీ సభ్యులు బట్టు మహేందర్, శివ, సిద్ధూ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

### డాక్టర్ అశోక్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్





**ఆత్మకూరు సెప్టెంబర్ 12 అక్షరకలం:**

మండల పరిధిలోని కూరెళ్లలోని పల్లె దవాఖానను శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏంఎల్ఏచ్ పి డాక్టర్ అశోక్ విధుల్లో లేకపోవడాన్ని ఆయన గమనించారు.కాగా,ఆయన రోజూ సరిగ్గా విధులకు హాజరుకావట్లేదని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే డాక్టర్ అశోక్ ని సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్...

- మరింత పారదర్శకంగా అమలు...
- ఒక్క కాల్‌తో... ఫిర్యాదు...
- కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ







### పురోగతిని పరిశీలించిన....

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**కౌడిపల్లి/ కొల్చారం సెప్టెంబర్ 12 (అక్షర కలం):-**

ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.



తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాల జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని, ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు. అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల ను నెరవేర్చుకునే క్రమం లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## హ్యూమన్ ట్రాఫికంగ్ అండ్ బాండెండ్ లేబర్

### మీడియా అకాడమీ ఆధ్వర్యంలో 16న వర్క్ షాప్

**హైదరాబాద్,**

తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ- ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు- తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

## యూరియా కోసం అన్నదాత హరి గోస...- రోడ్డు ఎక్కిన రైతన్నలు..

**మెదక్ ,సెప్టెంబర్12( అక్షర కలం):-**

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో ప్రైవేటు ఫర్టిలైజర్ కు యూరియా రావడంతో రైతులు అర కిలోమీటర్ మేరా క్యూలైన్లో నిలబడ్డారు. మండల కేంద్రానికి మూడు లారీల యూరియా లోడ్ వచ్చిన రైతులకు మాత్రం యూరియా కష్టాలు తప్పడం లేదు. ఉదయం 5 గంటల యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో పడికాపులు కాసే పరిస్థితి ఏర్పడింది.రైతులకు సరిపడా యూరియా ఉన్న రైతుల మాత్రం యూరియా కోసం ఇంత ఇబ్బందులు ఎదుర్కోవడం ఏమిటో అని అధికారులు తల పట్టుకుంటున్నారు. ఉదయం 440 బస్తాలను రైతులకు అందించిన తర్వాత మిగతా రైతులకు యూరియా అందకపోవడంతో యూరియా కోసం రైతులు రోడ్డెక్కి నిరసన



తెలిపారు. మండలానికి సంబంధించి మూడు లారీల లోడ్ యూరియా వచ్చిన రైతులు మాత్రం యూరియా దొరకడం లేదని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు అడ్డుకొని రైతులను నచ్చజెప్పి శాంతింపజేశారు.రైతులు యూరియా కోసం ఇబ్బందులు గురవుతున్న అధికారులు నాయకులు పట్టించుకోపోవడం దారుణమని మండలానికి సంబంధించి సరిపడినంత యూరియాను అందించాలని రైతులు కోరారు.






# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



**వలిగొండ సెప్టెంబర్ 12 అక్షరకలం:**

సరైన సమయంలో రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వ్యవసాయమే సర్వస్వం అని భావించే రైతులకు సమయానుకూలంగా పంటకు యూరియా వేయకపోతే పంట దిగుబడి పడిపోతుందని ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక పిఎసిఎస్ వద్ద యూరియా కోసం రైతులు ఉదయం నుండి లైన్లో నిలుచున్నారు.440 బస్తాల యూరియా దిగుమతి కావడంతో,రైతులకు వ్యవసాయ అధికారులు పిఎసిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున రైతుల పట్టా పాసుపుస్తకాలు,ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకొని పంపిణీచేశారు.అధికారులు వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలన్నారు.

## వలిగొండలో ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి

**వలిగొండ సెప్టెంబర్ 12 అక్షరకలం**

:మండల కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన



కార్యదర్శి,మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మార్క్సిస్టు మహా మేధావి అని,ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు.దేశాన్ని పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్ట్ పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి,గర్దాసు నరసింహ, కందడి సత్తిరెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,దొడ్డి బిక్షపతి,సిర్పంగి శ్రీరాములు,రాధారపు మల్లేశం,వేముల ల రామలింగం,శంకర్,భీమరాజు,ముత్యాలు,మత్స్యగిరి,మహేష్,వేముల నాగరాజు,ఉదయ్,శోభ,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

కామ్రేడ్ సీతారాం ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. శుక్రవారం చిట్యాల పట్టణ



కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయన ప్రథమ వర్ధంతి సభ లో వారు పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి అంచలంచేలుగా ఎదిగి సిపిఎం జాతీయ కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలు నడిపారన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, షీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, ఐతరాజు యాదయ్య, మాదరబోయిన వెంకన్న, అక్కినపల్లి నాగయ్య, కోనేటి రాములు, పాలమాకుల అర్జున్, రుద్రారపు పార్వతమ్మ, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, బండారు జనార్ధన్, గోకుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయ అధికారి సరెండర్ ?

మంగపేట, సెప్టెంబర్ 12 : మంగపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలును ఉన్నతాధికారులు సరెండర్ చేసినట్లు సమాచారం. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు అనే కారణంతో సరెండర్ చేసినట్లు తెలుస్తుంది. అయితే యూరియాకు సంబంధించి ఇటీవల జరిగిన ఓ సంఘటన కూడా ఈ సరెండర్ కు కారణమని మరో ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక ముఖ్య నేతకు సంబంధించిన వారికి సంబంధించి ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని ఓ గ్రామానికి చెందిన వారికి సుమారు 20 యూరియా బస్తాలు కావాల్సి ఉండగా సదరు ముఖ్య నేతకు సంబంధించిన వారి నుండి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఈ విషయాన్ని జిల్లా స్థాయి అధికారి ఒకరు డివిజన్ స్థాయి అధికారికి చెప్పగా సదరు అధికారి మండల అధికారికి ఆ పని పురమాయించగా మండల అధికారి నరసింహ సాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ఎరువుల దుకాణం యజమానికి తాను పంపిన వారికి యూరియా బస్తాలు ఇవ్వమని చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. యూరియా బస్తా రేటు 275 రూపాయలు కాగా సదరు ఎరువుల దుకాణం యజమాని ఒక్కో యూరియా బస్తాకు 330 రూపాయలు డిమాండ్ చేయగా యూరియా కోసం వచ్చిన వారు తమను పంపిన వారికి ఈ విషయం చెప్పగా సదరు వ్యక్తులు ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో యూరియా బస్తా 275 రూపాయలకే ఇవ్వాలని సదరు ఎరువుల దుకాణం యజమానికి వ్యవసాయ శాఖ అధికారులు చెప్పడంతో వ్యవసాయ శాఖ అధికారులు చెప్పినట్లు 275 రూపాయలే తీసుకున్నట్లు తెలిసింది. అయితే యూరియా కోసం వచ్చిన వారు మాత్రం తమను సదరు ఎరువుల దుకాణం యజమాని ఒక్కో యూరియా బస్తాకు 330 రూపాయలు డిమాండ్ చేసిన విషయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన వారికి తెలపగా వారు ఈ విషయాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే వ్యవసాయ శాఖ అధికారిని వ్యవసాయ శాఖ కమీషనర్ కు సరెండర్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ ఘటనకు సరెండర్ కు సంబంధం ఉందా లేదా అనేది పక్కకు పెడితే మండల వ్యవసాయ అధికారిని సరెండర్ చేయడంపై మండలంలో రక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి.

# టీ న్యూస్ ప్రతినిధి పై కేసును ఖండించిన వద్దిరాజు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు. జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలలకు చట్టాలు బాధ్యతలు, వారి ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం

**అక్షర కలం /ప్రతినిధి :**

ఆత్మకూరు ఎస్‌లోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం "బాలలకు చట్టాలు %-% బాధ్యతలు, వారి ప్రవర్తన" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఆలోచన విధానం మార్పు రావాలని, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా చదువుకుని సమాజానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని విద్యార్థులను కోరారు.పిల్లల అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ, పిల్లలకు స్నేహితుడిలా సహాయం చేసే చైల్డ్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్ గురించి వివరించారు.



బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, బాలికలపై వేధింపులు మరియు ఇతర సమస్యలు ఉంటే వెంటనే 1098కు కాల్ చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుకు పునాదుల్లా ఉంటాయని, మంచి స్నేహాలు పెంచుకోవాలని, చెడు స్నేహాలను దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల విధేయత చూపాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జె. వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం, బాల రక్ష భవన్ అధికారులు షేక్ మీరా, శ్రీ లక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# - నలుగురు వ్యక్తులకు 5 సంవత్సరాల 45 రోజుల జైలు శిక్ష.

**- వ్యక్తిపై భౌతిక దాడి, తీవ్ర గాయాలు కలుగజేసిన కేసులో నేరస్తులుగా గుర్తించి తీర్పు వెల్లడించిన హుజూర్నగర్ కోర్టు.**

**సూర్యాపేట,సెప్టెంబర్ 12 (అక్షర కలం )**

నేరాలకు పాల్పడితే ఏనాటికైనా జైలు శిక్షలు తప్పవు అని, ఎంతటివారైనా చట్టం నుండి తప్పించుకోలేరు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు తెలిపారు, ప్రతి ఒక్కరు చట్ట పరిధిలో నడుచుకోవాలని సమస్యలు వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలని పెద్దలను పోలీస్ స్టేషన్లను ఆశ్రయించాలి క్షణికావేశంలో నేరాలకు పాల్పడకూడదు అని అన్నారు, జిల్లా పోలీస్ శాఖ పోలీస్ ప్రజా భరోసా ద్వారా గ్రామాలలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

**కేసు వివరాలు :**

2018 సంవత్సరం మార్చి నెలలో రాత్రి నలుగురు వ్యక్తులు కలిసి గరిడేపల్లి మండలం లుంభ తండా కు చెందిన వ్యక్తి పై మండల పరిధి లుంబ తండా మరియు సోమ్లా తండా కు చెందిన నలుగురు వ్యక్తులు రాత్రి సమయంలో పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా కొట్టి తీవ్ర గాయాలు కలగజేసినందుకుగాను ఫిర్యాదు దారి ఇచ్చిన ఫిర్యాదు పై గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు దాడి కేసు నమోదు చేయడం జరిగినది. కేసు విచారించి నలుగురుని నిందితులుగా చేర్చి అప్పటి కేసు దర్యాప్తు అధికారి ఎస్సై సైదులు కేసు నేర అభియోగ పత్రాలను కోర్టుకు సమర్పించడం జరిగినది. ఈ కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కోర్టుకు బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో హాజరుపరిచరు వాదనలు వినిపించడం జరిగినది. ఈ కేసులో సాక్షులను బాధితులను విచారించిన హుజూర్నగర్ సెషన్స్ కోర్టు జడ్జి నిందితులు నలుగురు ఉద్దేశపూర్వకంగా దాడి చేసి గాయపరిచారని నేరం రుజువు కావడంతో నిందితులను నేరస్తులుగా భావించి 5 సంవత్సరాల 45 రోజులు కరగార శిక్ష విధించడం జరిగినది.ఈ కేసులో మొదటి నేరస్తుడు బానోతు శివ వయసు 29 సంవత్సరాలు వృత్తి వ్యవసాయము లంబ తండా గ్రామం, రెండవ నిందితుడు గుగులోతు శంకర్ వయసు 36 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం లుంభతండ గ్రామము, మూడవ నిందితుడు గుగులోతు బాలు వయసు 32 సంవత్సరాలు సోమల తండా గ్రామము, నాలుగవ నిందితుడు గుగులోతు చిన్న వయసు 40 సంవత్సరాలు ఈ నలుగురు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నేరానికి పాల్పడ్డారని గుర్తించి 5 సంవత్సరాల 45 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిన హుజూర్నగర్ కోర్టు జడ్జి డాక్టర్ ఎం రాధాకృష్ణ గారు తీర్పును వెల్లడించారు. ఈ కేసును బాధితుల తరఫున శిలువేరు వెంకటేశ్వర్లు అదనపు పీపీ గారు వాదనలు వినిపించారు. ఎప్పటికప్పుడు కోర్టులతో సమన్వయం చేసుకొని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్సై నరేష్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్ సైదులు, రాము, కోర్టు లైజన్ పోలీసు అధికారి హెడ్ కానిస్టేబుల్ రవి బాగా పనిచేశారని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు అభినందించారు.

# ముగ్గురు ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి.

**- ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి.**

**- ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి.**

**.... కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.**

**- మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ గారు.**

**సూర్యాపేట సెప్టెంబర్ 12 (అక్షర కలం):**

ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె.వీరబాబు, కె.మహేష్, బి.జానయ్య లు ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రమోషన్ పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఎస్పీ గారి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, %ూా=% అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, %ూా= ఋ్రా% నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, %=ూ×% లు సురేష్, %వీ%.అశోక్, %ఖ%.అశోక్, అన్వర్, సాయిరాం, %ూా=% సిబ్బంది ఉన్నారు.



# యోగ పై విద్యార్థులకు అవగాహన

**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

యోగ మానవాళి కి గొప్ప వరం, మెడిటేషన్ తో మానసిక ప్రశాంతత ఉంటుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు శుక్రవారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో లో విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ,



మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని, యోగ చేయటం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని విద్యార్థులలో క్రమశిక్షణ పెరుగుతుంది అని అన్నారు అనంతరం బీసీ హాస్టల్ లోని విద్యార్థులచేత యోగ సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, యోగ ఆసనాలు చేయించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బీసీ హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్,ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్స్ బోయ స్వామి పల్లపు శివ , మేడ బోయిన శ్రీను, నరేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు, ఏదులాపురం, మరియు ఖమ్మం నగర పాలక సంస్థ లలో వివిధ స్థానాలలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా మున్సిపల్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మున్సిపల్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటారని చెప్పారు. టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ ఉద్యోగులకు అనేక రకాల ఒత్తిడిలు, సమస్యలు వస్తుంటాయని, ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, మున్సిపల్ ఉద్యోగులకు కూడా నూతన ఫోరం అండగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,రుక్మారావు, టీఎన్జీవోస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు. నూతన మునిసిపల్ ఫోరం బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా ఏ.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఈ.ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు గా ఎం.శ్రీనివాస్, కె.లింగయ్య, జె. నాగరాజు,జె.సూచిత, సెక్రెటరీగా జి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.సాంబయ్య, సిహెచ్. శ్రీనివాస్, జె.రాంబాయి, ఏ.ప్రేమ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ గా బి.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి.సుధాకర్, పబ్లిసిటీ సెక్రెటరీ గా కె.శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ గా అవినాష్, ఆఫీస్ సెక్రటరీ గా కే.హేమనాథ్ సాయి, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రవీణ్ కుమార్, పి.రజిని, కృష్ణకుమారి, కవిత, అనురాధ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


# తెలంగాణలో ఇక సులభంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీ..

**అక్షర కలం/ హైదరాబాద్:**

హైదరాబాద్: కుల ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందేలా 'మీ సేవ' నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు(ప్రత్యేక కేసులు మినహా) ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు.గతంలో ప్రతి దరఖాస్తుకు కొత్తగా తహసీల్దార్ ఆమోదం పొందాల్సిన అవసరం ఉండేది. దీనివల్ల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం ఏర్పడుతుండడంతో.. ఈ సమస్యను నివారించడానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో.. మీ సేవ విభాగం దీనిపై దృష్టిపెట్టింది. సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తహసీల్దార్‌లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన అనంతరం తాజా మార్పులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ మార్పును 15 రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 17,571 మంది ఈ సేవను విజయవంతంగా పొందారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేస్తుంటారు. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో.. గతంలో ఆమోదించిన అధికారి వివరాలు, తిరిగి జారీ తేదీ ఉంటాయి. ప్రత్యేక కేసుల్లో(ఉదాహరణకు హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ–సీ కిందకు వస్తే.. జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం) దరఖాస్తును గత ప్రక్రియ ప్రకారం ఆమోదం కోసం పంపిస్తారు.

**సేవను ఎలా పొందాలంటే...**

పాత సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే: మీ సేవ కౌంటర్‌లో ఆ నంబర్‌ను అందించడం ద్వారా కొత్త ప్రింటవుట్ పొందవచ్చు.నంబర్ తెలియకపోతే: మీ సేవ సిబ్బంది మీ జిల్లా, మండలం, గ్రామం, ఉప–కులం, పేరు ఆధారంగా శోధిస్తారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చని మీ సేవ కమిషనర్ రవికిరణ్ తెలిపారు.




# శాసనసభలు నిజమైన చర్చా దేవాలయాలుగా మారినప్పుడు ప్రజాస్వామ్యం వృద్ధి చెందుతుంది.

**ప్రజా స్వామ్యానికి కేంద్రబిందువు శాసన సభ మరియు శాసన మండలి**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఆ పథకాలపై చట్ట సభల్లో సరియైన చర్చలు జరుపుతున్నాం**

**శాసన సభలలో చర్చలు ఉత్సాహంగా ఉండాలి, కానీ ఎప్పుడూ అగౌరవంగా ఉండకూడదు.**

**ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులు వాడే బాషా కొంత ఆందోళనకరంగా ఉంది. సభలను ,చట్టాలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది-**

**తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

అక్షర కలం/ ప్రతినిధి :







బెంగళూరులో పట్టణంలో 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ఇండియా రీజియన్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, ఛైర్మన్ ఓ యస్ డి గోవర్ధన్ రెడ్డి, అధికారులు.తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ " శాసనసభలు నిజ మైన చర్చా దేవాలయాలుగా మారినప్పుడు ప్రజాస్వామ్యం వృద్ధి చెందుతుందని, శాసనసభ్యులుగా మనం ఒకరినొకరని గౌరవిస్తూ శ్రద్ధగా వినినట్లయితే, విభిన్న అభిప్రాయాలను గౌరవిస్తే ,ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తే, ప్రజల విశ్వాసాన్ని పెంచుకోవడమే కాకుండా వారి ఆకాంక్షలను కూడా నెరవేర్చగలమని ఆయన తెలిపారు. ప్రజా స్వామ్యానికి కేంద్రబిందువు శాసన సభ , మరియు శాసన మండలి సభలని ఆయన అన్నారు. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ కోసం మాట్లాడతారని, వారి ప్రయోజనాలను కాపాడుతారని మరియు రాజ్యాంగ విలువలను నిలబెడుతారని నమ్ముతారు. అయితే, ఇటీవలి కాలంలో, అంతరాయాలు, అర్థవంతమైన చర్చ లేకపోవడం మరియు శాసనసభ కార్యకలాపాలలో గౌరవం లేకపోవడం గురించి పౌరులలో కాస్త ఆందోళన పెరుగుతోందన్నారు. సభలో చర్చలు ఉత్సాహంగా ఉండాలి, కానీ ఎప్పుడూ అగౌరవంగా ఉండకూడదని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు శాసన సభలు ప్రజల అభ్యున్నతి కోసం, సరియైన చట్టాలను రూపొందించడం కోసం పని చేస్తున్నాయని, శాసన మండలి ఛైర్మన్ గా సభలో సభ్యులందరి హక్కులను కాపాడుతున్నానని గౌరవంగా తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఇటీవల సంక్షేమ పథకాలు, నీటిపారుదల ప్రాజెక్టులు మరియు విద్యా సంస్కరణలపై , బిసి వర్గాల రిజర్వేషన్లు పై అర్థవంతమైన చర్చలు తెలంగాణ రాష్ట్ర శాసన సభలలో జరిగాయని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే ప్రవేశపెట్టబడిన కృత్రిమ మేధస్సు, పరిశోధన, రికార్డుల నిర్వహణ మరియు సమాచారంతో కూడిన చర్చల కోసం సభ్యులకు నిజ-సమయ సమాచారాన్ని అందించడంలో సహాయపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని , ఆయ పథకాలపై చట్ట సభల్లో సరియైన చర్చలు జరుపుతున్నామని , ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర శాసన సభలలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.

# నిన్నటి నుంచి ఖమ్మం సోషల్ మీడియాలో తెగ వైరలైన ఠాగూర్ సినిమాలో సీన్ రిపీట్ ఘటనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం వారు ఖండించారు.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం పట్టణ కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ లో ఖమ్మం ఐఎంఏ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఐఎంఏ సభ్యులు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన 13 ఏళ్ల యువకుడు అప్పటికే కామెర్లతో బాధపడుతూ చివరి దశలో తమ ఆసుపత్రికి వచ్చారని , వైద్య పరీక్షలు నిర్వహించగా కామెర్లకు నాటు వైద్యం పొంది , రకరకాల ప్రయోగాలు చేసిన అనంతరం హైదరాబాదులోని నిమ్స్ కు వెళ్ళగా అక్కడ వైద్యులు కాలేయ పరీక్ష కి బయాప్సీ పరీక్షకు పంపించగా ఫలితం 15 రోజుల్లో వస్తుందని చెప్పడంతో రోజురోజుకు ఆ యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుండడంతో కుటుంబ సభ్యులు మరల నాటు వైద్యం చేయించి , తప్పనిసరి పరిస్థితుల్లో ఖమ్మం సాయిరాం గ్యాస్ట్రో ఆసుపత్రికి తీసుకొచ్చారని పరిస్థితి విషమించినప్పటికీ వైద్యం చేయమని ప్రాధయపడడంతో అంగీకార పత్రంలో కుటుంబ సభ్యులు సంతకాలు చేసిన అనంతరం 5 రోజులపాటు చికిత్స చేయించుకొని , తరువాత సర్కార్ దావఖానాకు తీసుకెల్తామని , వెంటిలేటర్ తీసేయించుకొని వెల్లటం జరిగింది . హస్పెటల్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు కూడా ఈసీజీ తీపించి గుండె




ఆక్టివిటీ ని చూపంచి పంపటం జరిగింది . ఇట్టి ఘటనను కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ మూడు రోజుల క్రితం చనిపోయిన యువకుడికి వైద్యం చేసినట్లు చెప్పి మూడు లక్షలు వసూలు చేశారని శీర్షికతో సోషల్ మీడియాలో వైరల్ అయిందని అది పూర్తిగా అబద్ధం అని అన్నారు . పేషంట్ హాస్పిటల్లో వున్నప్పుడు కాళ్లు చేతులు కదిలించటం చూపించి బ్రతికే వున్నాడని చూపించటం జరిగిందని , చనిపోయిన బాలుడికి చికిత్స అనేది పూర్తిగా అవాస్తవం అని బంధువులు కూడా అంగీకరించిన సీసీ టీవీ ఫుటేజ్ వుందని , ఇది వేరే వారు కల్పించిన కథ అని బంధువులు ముందు రోజు రాత్రి చెప్పటం జరిగిందని . ఆ సీసీ టీవీ ఫుటేజ్ కూడా వుందని వైద్యులు %డ% ఆసుపత్రి సిబ్బంది తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ %ణతీ%.కంభంపటి నారాయణ , స్టేట్ మెడికల్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ %ణతీ%.బోలికొండ శ్రీనివాస్ రావు , %ణతీ%.స్వాతి , %ణతీ%.కూరపాటి ప్రదీప్ , %ణతీ%.రవి కుమార్ , %ణతీ%.సుధీంద్ర రెడ్డి , %ణతీ%.ప్రియాంక లు పాల్గొన్నారు .

# జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**అక్రమ కేసుఉపసంహరించుకోకపోతే ఆందోళనలకు పిలుపునిస్తాం.**

**టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ**

**ప్రసాద్ రావు కు వినతి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకొనిజర్ల మండలం లోని పిఏసీఎస్ కేంద్రం వద్దయూరియా కొరతతో రైతులు పడే కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీడియో కవరేజ్ లో ఉన్న టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాల "టి న్యూస్ ఛానెల్" ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావుపై అదేవిధంగా వీడియో జర్నలిస్టు,4జి కిట్ టెక్నీషియన్ లపై కొనిజర్ల మండల పోలీసులు పెట్టిన అక్రమ కేసులను పున పరిశీలించి తక్షణమే ఉపసంహరిం చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ....జర్నలిస్టులపై న అకారణంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అడిషనల్ డిసిపిని కోరారు.లేదంటే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనల కు పిలుపునిచ్చేందుకు కార్యాచరణ చేస్తామని అన్నారు.ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన ఖండించారు. కేసులు పెట్టి జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి ,శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ ఉదయ్, హరీష్ వనం నాగయ్య చక్రవర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి గుద్దేటి రమేష్ కార్యదర్శి , రాంబాబు , జిల్లా నాయకులు ఆతోటి శ్రీనివాస్ కోటేశ్వరరావు, తిరుపతి శ్రీనివాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్పెక్టర్ గా అప్పలనాయుడు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ గా భాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు చెప్పటారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు గారిని మర్యాద పూర్వ కంగా కలసి పుష్పగుచ్చం అజందజేశారు. ట్రాఫిక్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబా శివరావు ను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో తిరిగి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు.

# ఆగడాలపై ఐటిడిఏ పిఓ చర్యలు తీసుకోవాలి ..పాయం సత్యనారాయణ



**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

చర్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఇర్ప ప్రకాష్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ కుదునూరు గ్రామపంచాయతీకి సంబంధించిన ఇసుక ర్యాంపు మంజూరిలో స్థానిక గిరిజనేతరుడి కనుషన్నల్లో ఆయన సూచనలతో ఆయన అనుచరుల మహిళలతో కమిటీని ఏర్పాటు చేసుకొని కుదునూరు గ్రామంలో ఉన్న పది కుటుంబాలను సొసైటీలో ప్రమేయం లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న గిరిజనేతరుడు ఆగడాలపై ఐటీడీఏ పీవో గారు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఆ రాంపులో లారీ పట్టాలు కట్టి రోజు పదకొండు వంద రూపాయలు వస్తా ఉంటే అందులో వందరూపాయలు కమిటీ సభ్యులు వసూలు చేస్తున్నారని.. ఆదివాసీలను ఇసుక రాంపులో రానీయకుండా గిరిజనేతరులు అడ్డుకుంటున్నారని రేసింగ్ కాంట్రాక్టర్ కూడా గిరిజనేతరులకు సపోర్ట్ చేస్తున్నారని ఆరోపించారు.కుదునూరు గ్రామంలో ఒక గజనేతరుడి కదంబ హస్తాల్లో ఇసుక ర్యాంపు నడుస్తుందని అలాంటి వారిని అధికారులు గుర్తించి మహిళా కమిటీ సభ్యులు నడుపుటకు అధికారులు సూచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్. భీరబోయిన శేఖర్. ఇరుపా ప్రసాద్...

# భారతీయ భావనకు ప్రతిరూపం సీతారాం ఏచూరి

**అక్షర కలం/ కారేపల్లి:**

భిన్న సంస్కృతులు,భాషలు,ఆచారసాంప్రదాయాలు,కులాలు,మతాలు,ప్రాంతాలు అనేక రకాలకు నిలవైన భారతీయత అనే భావనకు నిజమైన ప్రతిరూపం సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం కారేపల్లి లో సిపిఎం ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్టు సిద్ధాంతవేత్త కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి భిన్నత్వంలో ఏకత్వం అయినా భారతీయతను కాపాడుటకై తన జీవితకాలమంతటిని అంకితం చేసిన సీతారాం ఏచూరి బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అలాంటి భావనకు ప్రతిరూపమైన భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆ ప్రయత్నాన్ని గత ఎన్నికల్లో ఇండియా కూటమిని నిర్మించడం ద్వారా సీతారాం ఏచూరి అడ్డుకున్నారని దానిలో భాగంగానే 400 సీట్లు వస్తాయని విర్రవీగిన పాలకపక్షం గతం కంటే సీట్లు తగ్గిపోయాయని ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నిలుపుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ అనేక అక్రమాలకు పాల్పడి గెలిచిన సీట్లు కూడా సాధించిందని విమర్శించారు. ఆ గెలుపుకు కారణం ఓట్ల చోరీ అని ఆధారాలతో సహా బయటపెట్టిన ఎన్నికల కమిషన్ ను ఉపయోగించుకొని తప్పించుకో చూస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు కోసమే బీహార్ లో ఎస్ ఐ ఆర్ తీసుకొచ్చి దశాబ్దాలుగా ఓట్లు వేస్తున్న వారిని అనారులుగా ప్రకటిస్తున్నారని దానినే భారతదేశం మొత్తం కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి కీలక తరుణంలో సీతారాం ఏచూరి వంటి ఆలోచనపరుడు లేకపోవడం భారత రాజకీయాల్లో ఆ లోటు కొట్ట వచ్చినట్టు కనిపిస్తున్నదని తెలిపారు. ఓట్ల చోరీ అనే అంశం నుంచి బయటపడటానికి జీఎస్టీలో స్లాబులు తగ్గించి దీపావళి వరకు ధరలు తగ్గిస్తామని నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. డోనాల్డ్ ట్రంప్ మోడీ నా ఫ్రెండ్ అని చెప్పుకుంటూ భారతదేశంపై 50% సుంకాలు విధించి భవిష్యత్తులో వాటిని 100% చేస్తామని చెబుతున్న ప్రధాని నోరు మెదపకపోవడం విడ్డూరమని కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచి పోరాడటమే సీతారాం ఏచూరి ఆశయాలను సాధించుటమని అందుకు అందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్ పూలమాల వేయగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, ముక్క సీతారాములు, హామాలి మేస్త్రి. ఆరేల్లి శ్రీరాములు, సైదులు, సంపత్, ఎంకన్న,బాబు, రాములు, ఉపేందర్ పాల్గొన్నారు.



# న్యూఢిల్లీలో జాతీయ సదస్సులో ఐటీడీఏ పి ఓ బి రాహుల్

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు గిరిజన అభివృద్ధి రెండువేల నలభై ఏడుదృష్టి కోణంలో జరుగుతున్న పురోగతిని సమీక్షించేందుకు మరియు భవిష్యత్తు రోడ్డు మ్యాప్ ను రూపొందించేందుకు వివిధ రాష్ట్రాల గిరిజన సంక్షేమ కార్యదర్శులు, ప్రాజెక్ట్ అధికారులతో నిర్వహించిన మంత్రిత్వ శాఖ జాతీయ సదస్సులో పాల్గొనడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఈనెల తొమ్మిది,పది. తేదీలలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ఏరియా పరిధిలో ఉన్న పందొమ్మి మారుమూల మండలాలలోని నూట ముప్పై గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్, దర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్, పీఎం జన్మన్, అటవీ హక్కుల చట్టం అమలు తీరుపై సదస్సులో వివరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు మరియు కొండరెడ్ల కుటుంబాలకు వారికి కావలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారుల సమక్షంలో వివిధ రకాల కార్డులు మరియు గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి సమాచారం





గ్రామసభలు ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం జరిగిందని, ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద డిఎంటి శిక్షకులకు మరియు బిఎంటి శిక్షలకు గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాల రైతులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందని అలాగే ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలవుతున్న సంక్షేమ పథకాలు గిరిజనుల దరికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం నాకు సంబంధించిన మ్యూజియం కాపీ బుక్ ను వీభూనాయర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కు అందించి, భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసి గిరిజనులకు సంబంధించిన సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వారి కట్టుబాట్లు గురించి వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రిన్సిపాల్ సెక్రటరీలు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టా

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు...

**అక్షర కలం/ ప్రతినిధి:**



శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లిలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ.... నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ ని ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కాలనీలో నిర్వాసితులకు మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీధి దీపాల ఏర్పాటుతోపాటు , సంబంధిత గ్రామపంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు పై దృష్టి సారించాలని ,సివిల్ పనులు అన్నింటిని నాణ్యతతో నిర్మించాలని, సరైన సమయంలో పనులు పూర్తిచేసి అప్పగించాలన్నారు. సుమారు 257 మంది నిర్వాసితులకు ఈ కాలనీలో ఇప్పటివరకు ఫ్లాట్లు కేటాయించడం జరిగిందని, తక్కిన 37 మందికి కూడా త్వరలోనే ప్లోట్లు కేటాయిస్తామని, ఇవన్నీ పూర్తి పారదర్శకతతో, లక్కీ డ్రా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ఫ్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ఫ్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉంది. పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే, కలెక్టర్లు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు హరిజనాపురం లో మిషన్ భగీరథ తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ పనులకు శంకుస్థాపన చేశారు.జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గం లో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలం పై చర్చించడమే కాకుండా, దేవరకొండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.





# ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలి

**సూర్యాపేట సెప్టెంబర్ 12 (అక్షర కలం ):**

ఐక్యమత్యంగా ఉంటూ అందరూ కలిసి ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ప్రతి ఒక్కరు అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తోడ్పాటుగా ఉండాలని అన్నారు. నీకు ఎప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు సూర్యాపేట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారి బుర్లె మధుసూదన్, గౌరవ అధ్యక్షులు గుణగంటి రాములు, అంతటి రాములు, ముఖ్య సలహాదారులు అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గుండ ఉపేందర్, బోల్లోజ్ బ్రహ్మాచారి, నరేంద్రుని లింగమూర్తి, గుణగంటి సతీష్, అంతటి జానీ, చీకూరి సందీప్, కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొని, ప్రసంగించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి...



**అక్షరకలం /ప్రతినిధి :**

బెంగళూరులో పట్టణంలో 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొని, ప్రసంగించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.....





**నల్లగొండ సెప్టెంబర్ 12 (అక్షర కలం ):**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సాగు దృష్ట్యా యూరియాను సకాలంలో రైతులందరికీ అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని,ఎవరైనా జిల్లాలో ప్రభుత్వ సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా రైతులకు అందకుండా అక్రమ నిల్వ చేసిన,ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా, పక్కదారి పట్టించినా,ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవనీ జిల్లా ఎస్పి గారు హెచ్చరించారు... ఇప్పటికే జిల్లాలో సుమారు పది ఫర్టిలైజర్స్ దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందాలతో అకస్మిత తనిఖీలు నిర్వహించగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పలువురు పై నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, గుర్రంపోడు పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, మొత్తం ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క ఫర్టిలైజర్ షాప్ ల లైసెన్స్ రద్దు చేయుట కొరకు కలెక్టర్ గారికి నివేదిక పంపినట్లు వెల్లడించారు.... ఎవరైనా యూరియాను అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని అలాంటి వారిపై పి.డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.... జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు,ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు... ఫర్టిలైజర్స్ యజమానులు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను,యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించాలని తెలిపారు. అలాగే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా రైతులకు సహకరిస్తూ ఉండాలని సూచించారు...

# అదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు బాధ్యతల స్వీకరణ

**సూర్యాపేట సెప్టెంబర్ 12 (అక్షర కలం ):**



జిల్లా అదనపు కలెక్టర్ గా కొత్తగా నియామకమైన కొలనుపాక సీతారామారావు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకుముందు అదనపు కలెక్టర్ (రెవిన్యూ )గా ఆయన శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సీతారామారావు ఇటీవల నల్గొండ జిల్లా స్పెషల్ కలెక్టర్ ( ఐ %డ% క్యాడ్ ) గా విధులు నిర్వహిస్తూ,రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వుల మేరకు అదనపు కలెక్టర్(రెవిన్యూ) గా సూర్యాపేట కు బదిలీ పై వచ్చారు.



# జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం....







**అక్షర కలం /ప్రతినిధి :**

నిరుపేద దివ్యాంగులకు, తల్లీ తండ్రి లేని ఆనాధపిల్లలకు ఆశ్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి విద్యా, వైద్య కోసం సహాయం చేయడం నిరుద్యోగ యువతకు టెక్నీకల్ కోర్స్ లు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం, ఎవరూ లేని నిరుపేద వృద్ధులకు సహాయ పడటం కోసం స్థాపించబడిన జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ అన్ని విధాలా లక్ష్యం దిశగా పయనించాలని ఆశిస్తున్నట్టు నల్గొండ రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాఘవ రావు గారు చెప్పారు శుక్రవారం ఉదయం నల్గొండ లో గోలి ప్రభాకర్ స్థాపించిన జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న సంస్థ సభ్యులను అభినందించారు ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ మా సంస్థ ఇప్పటికే 7 జిల్లాలలో సేవక్ నియామకం జరిగింది అని త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి వారికి సేవా కార్యక్రమాలు మొదలు పెడతామని తెలిపారు కార్యక్రమంలో కార్యదర్శి రవి కుమార్, క్రాంతికుమార్ మరియు వివిధ జిల్లాల కో ఆర్డినేటర్ లు సూర్యాపేట జిల్లా చెడుపాక గంగరాజు, యాదాద్రి జిల్లా పోచం కన్నయ్య, మహబూబాబాద్ మేకల కృష్ణయ్య, మహబూబ్ నగర్ జిల్లా ఎస్ వెంకట రాములు, ఎం నవనీత కె సుధీర్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం వచ్చే విధంగా టీచర్లు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 12 (అక్షర కలం ):**






శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్ కళాశాలలు,కేజీబివి లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాల అకాడమీక్ సంబంధించి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలల మీద నమ్మకంతో విద్యార్థులు వస్తున్నారని వారికి అర్థమయ్యేలా బోధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకునేలా అందరం కలిసి వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభు త్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల హాజరు శాతం చాలా తక్కువగా ఉంటుందని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రతి సబ్జెక్టు టీచర్ వారితో మాట్లాడాలని వారి పిల్లలు ప్రతి రోజు కళాశాలకు వచ్చేలా చూడాలని 1,2 టెస్టులకు సంబంధించి ఫలితాలు తెలియజేయాలని అలాగే ఇంటి వద్ద కూడా చదివిపించాలని తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు కష్టపడితే ఏదైనా సాధిస్తారు కాబట్టి వారికి చదువుకుంటే కలిగే ప్రయోజనాలు,కెరియర్ పై మోటివేషనల్ క్లాస్ లు తీసుకోని ప్రోత్సహించాలని సూచించారు. ఖాన్ అకాడమి, ఫిజిక్స్ వాలా లాంటి వాటిని విద్యార్థులు ఉపయోగించి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం స్టాఫ్ అటెండెన్స్ 100% హాజర వ్వాలని అత్యవసరం ఉంటే తప్ప సెలవు మంజూరు చేయకూడదని ఈ సందర్భంగా చూసి ఆదేశించారు. వచ్చే సోమవారం ప్రిన్సిపాల్స్ స్టాఫ్ తో సమావేశం నిర్వహించి ఇటీవల విద్యార్థులకి నిర్వహించిన 1,2 టెస్ట్ లకు సంబంధించి ఫలితాలపై సమీక్ష చేయాలని తదుపరి వార్షిక పరీక్షల నాటికి ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టు లో కనీసం 70 శాతం మార్కులు తెచ్చుకునేందుకు కార్యాచరణ లిఖిత పూర్వకంగా సంబంధిత సబ్జెక్ట్ టీచర్ నుండి నివేదిక తీసుకోవాలని తదుపరి సమావేశం సెప్టెంబర్ 22 న అట్టి నివేదికలపై సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్,జి సీ డి ఓ పూలన్,డి సీ ఓ లు పద్మ, లక్ష్మి, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీనా, బిఆర్ఎస్ పార్టీనా

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలో చేరి పదవి పోతుందని భయంతో బిఆర్ఎస్ పార్టీ అని చెప్పడం సిగ్గుచేటు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం రద్దు కాలేదు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు, కానీ పొదెం వీరయ్య తో కలిసి నడుస్తా అంటే అర్థం ఏమిటో ప్రజలకు కూడా తెలియడం లేదు. బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్దకు ఎమ్మెల్యేను సాధార%శీ%గా ఆహ్వానిస్తున్నాం.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా మేమే క్యాంప్ ఆఫీస్ కి ం... మీరే ఆహ్వానించండి. తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే వైఖరిపై బిఆర్ఎస్ సీనియర్ నేతలు రావులపల్లి రాంప్రసాద్,మాని ేరామకృష్ణ. నియోజకవర్గంలోని బారాసా కార్యకర్తల కష్టం మీద కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాట వాస్తవం అని పార్లమెంటు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం చేసినది వాస్తవం కాదా. జూబ్లీహిల్సుముఖ్యమంత్రిరేవంత్రెడ్డిఇంట్లో,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాట వాస్తవం కదా. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించి వేపించింది వాస్తవం కాదా, అన్ని మరిచిపోయి పదవి పోతుంది అని భయంతో నేను టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి కలిశాను అని చెప్పటం ఆశ్చర్యకరంగా ఉందని. కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కానీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య తో కలిసి నడుస్తా అంటే ఏమిటో మిరే చెప్పాలని అన్నారు భారాస నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణలు అన్నారు.. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగితే అంబేద్కర్ సెంటర్ వద్ద ఆఫీస్ కి సాధారంగా స్వాగతం చెబుతామని రావాలని విజ్ఞప్తి చేశారు.. లేకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వస్తారని మీరైనా సాధారణంగా ఆహ్వానించి బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,కోలారాజు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్ కొలిపాక శివ, గోసుల వెంకట శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955